# పిల్లల పద్యాలు

ఇలాంటి పద్యాలు బోలెడు అన్ని చదువుకుని , మా భాష మరియు విజ్ఞానాన్ని పెంపొందించుకున్నాము. ఇక మీరు కూడ మీ పిల్లలకి ఇలాంటి మీ చిన్ననాటి పద్యాలు నేర్పించి వాళ్ళ మాతృభాష ఎంత తీయనిదో వారికి తెలియచెయ్యండి.

## (I)

వోత్తు ! కాకి
రువ్వు, రువ్వు, రువ్వు,
రొట్టెమెత్తుక పోయె
పెక్కి, పెక్కి, పెక్కి
బిడ్డ యేడ్చె.

## (II)

బురదలోన పంది
పొర్లాడుచుండెను.
దాని గరవ వచ్చి
దాటి కుక్క
బురదలోన గూటి
పోయి లేవగలేక
బొంయి మనెను.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## (III)

ఇదిగో ఇదిగో పచ్చ జెండా
అదిగో అదిగో రైలు బండి.
గఫ్ గఫ్ గఫ్ గఫ్, గఫ్ గఫ్ గఫ్ గఫ్
రండీ రండీ వేగము రండీ.
ఇటు ఎక్కండీ ! అట ఎక్కండీ !
కో! కో! భస్ భస్, భస్, భస్, భస్, భస్
బయలుదేరినది బండి పదండీ .

## (IV)

ఆవా , ఆవా నీ పని ఏమీ ?
పాపా పాపా పాలిత్తును నేను.
కుక్కా కుక్కా నీ పని ఏమీ ?
దొంగలు వచ్చిన బొం యి బొం యి మందును.
పిల్లీ పిల్లీ నీ పని ఏమీ ?
ఎలుకల నే చంపుదును ఓ అమ్మాయీ.
గుఱ్ఱమా, గుఱ్ఱమా నీ పని ఏమీ ?
బండిని లాగుదు బహు వేగముగా.
మరి పాపా పాపా నీ పని ఏమీ ?
పాఠము చదువుదు , బడికిన్ బోదును
మరి బడి పిడిచిన తరువాతనో ?
ఆడుదు ఆటల్ , పాడుదు పాటల్ !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## (V)

గోతి ఒడ్డుకు వచ్చెను కప్పలు
గూడు పిడిచెను కోడిపిల్లలు.
అపియు ఇపియు కూడి ముచ్చట
లాడుకొనుచుండెను సుఖంబుగ.
అంతలోనొక పెద్ద కప్పకు
అప్పుడె యొక నీడ గనబడె.
గద్ద ఎగురుచుండె మీదను,
గోతిలోకి కప్పలురికెను,
గూడు చొచ్చెను కోడిపిల్లలు.

## (VI)

కోతుల పెండ్లికి గాడిదలే సంగీతము పాడెనయా,
పొగడుకొనిరి ఇట్లని వారు వీరును
మోదముతో సభలో.
మిక్కిలి మధురముగా నున్నది యీ
మేళము పాట, భళీ !
అహా! మేల్మేల్, పెండ్లివారి రూపు
అతి సుందర, వహ్వాహ్వా !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## (VII)

ఆడిన మాట దప్పిన
గాడిద కొాడు, కనుచు దిట్ట
గా పిని, యయ్యో,
పీడా నా కొాడు, కనుచుచు
గాడిద యేడిచె గదన్న,
ఘన సంపన్నా...

## (VIII)

కడవ మీద కాకమ్మా
కడవ అడుగున నీళ్ళమ్మా
ప్రక్కన గులకరాళ్ళమ్మా
ఒకటీ ఒకటీ వెయ్యమ్మా!
కిందకి కిందకి రాళ్ళమ్మా
పైకి పైకి నీళ్ళమ్మా
దాహం తీరా తాగమ్మా
కావు కావు అని ఎగురమ్మా!

Keywords: Pillala Kathalu, Padyalu

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com